CCPS An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# గత 15 సంవత్సరములుగా ప్రోసెస్ సేఫ్టీబికాను అందిస్తున్నాము

నవంబర్ 2016




నవంబరు 2001 సంవత్సరంలో సెంటర్ కేమికల్ ప్రోసెస్ సేఫ్టీ వారు మొదటి సేఫ్టీ బికాన్‌ను కొద్ది వందల మందికి మాత్రమే అందించడం జరిగింది. అప్పటి నుంచి 180 మెసేజిస్‌లను కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులకు ముద్రించి అందించడం జరిగింది. వాటి కాపీలను www.sache.org అనే వెబ్‌సైట్ నందు చదుకోవచ్చును. ప్రస్తుతం బికాన్‌ను 38,000 మందికి మెయిల్ ద్వారాను అందిస్తున్నము, మరల వారు తోటి ఉద్యోగులకు ఉచితముగా బికాన్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం కొన్ని వందల వేల మంది బికాన్‌ను ప్రతీ నెల చదువుతున్నారు. బికాన్ 25 భాషల కన్నా ఎక్కువగా తర్జుమా చేయబడుతోంది, ఇందుకై అంకిత భావంతో స్వచ్ఛంగా తర్జుమా చేసే వాలంటీర్లు వారి శ్రమని అందిస్తున్నారు. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రోసెస్ సేఫ్టీకి దొహదపడుతున్నారు.







2016వ సంవత్సరంలో రెండు బికాన్ల్ ద్వారా తరచుగా జరిగే ప్రమాదాల గురించి తెలిపాము. ఫిబ్రవరిలో, జ్వలనశీల పదార్థాలు గల ట్యాంక్ నుంచి రసాయనాలు ఒలికపోవడం వలన సంభవించే ప్రమాదాల గురించి (2), మే నెలలో అమ్మోనియం నైట్రేట్ వలన ప్రేలుడు గురించి (3). ఈ సంఘటనల గురించి తెలియజేయడం వలన బికాన్ ద్వారా అటువంటి ప్రమాదాలు మరల జరగకుండా నిరోధించడమే ముఖ్య ఉద్దేశ్యం. ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాల గురించి కూడా తెలుసుకోండి. అందువల్ల మీ కర్మాగారంలో ప్రమాదం సంభవించకుండానే పాఠాలు నేర్చుకోగలరు.

## మీకు తెలుసా?

- ఆపరేటర్లు, మేయింటినెన్స్ వర్కర్లు, కర్మాగారాలలో పనిచేసే సిబ్బంది కొరకు బికాన్ రాయడం జరుగుతుంది. మీరు పనిచేసే ప్రదేశంలో గమనించవలసిన/ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తుంది, అదియును మీ భాధ్యత పరిధిలోనే తీసుకోవలసనవి అయి ఉంటాయి.
- ఎంతో మంది ఇంజనీర్లు, కెమిస్ట్‌లు, టెక్నికల్ సిబ్బంది, మేనేజర్లు, ఈ బికాన్ చదవి తద్వరా ఎంతో నేర్చుకుంటున్నారని మేము తెలుసుకున్నాము. అయితే బికాన్ వారి కొరకు మాత్రమే కాదు. బికాన్‌లో ప్రోసెస్ మార్చమని కానీ, యంత్ర పరికరాలను మార్చమని కానీ, స్టాండర్డు xyz అనుసరించమని గానీ మీరు ఏమి చేయ్యాలలో సూచించడం జరగదు.
- బికాన్‌ను మీ సహోద్యోగులతో, తోటి ఉద్యోగోస్తులతో/ సిబ్బందితో షేర్ చేసుకోవచ్చు, ప్రింట్ కాపీల ద్వారా గాని, కంప్యూటర్ ద్వారా గాని షేర్ చేసుకోవచ్చు.

## మీరు ఏమి చెయ్యాలి?

- మీరు బికాన్ చదవినప్పుడు, దాని నుంచి ఏమి నేర్చుకోవాలి అని ఆలోచించండి, ఆ బికాన్ నందు వెరొక కర్మాగారంలో జరిగిన సంఘటన గురించి వివరించినా. ఉదాహారణకు సెప్టెంబరు 2016 బికాన్‌లో ఓడపై అగ్ని ప్రమాదం గురించి తెలియజేసాము. బికాన్‌ను చదువుతున్న చాలా మంది ఓడలపై పనిచేయరు, అందులో విషయం "మెనేజ్‌మెంట్ ఆఫ్ చేంజి" గురించి – ఇది అన్ని ప్లాంట్లకు వర్తిస్తుంది.
- స్థల భారం వలన బికాన్‌లో ఒక ప్రమాదం వల్ల నేర్చుకోవలసిన విషయాలన్నింటిని పొందుపరచడం సాధ్యంకాదు. సంఘటన ద్వారా మీరు ఇంకా ఏ విషయాలను నేర్చుకోవచ్చు ఆలోచించండి. అటువంటి సంఘటనల గురించి, మరియు ఇతర ప్రమాదాల గురించి సాధ్యమైనంత సమాచారాన్ని వెదికి తెలసుకొండి.
- మీరు పఠిష్టమైన ప్రోసెస్స్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్న ప్లాంటు నందు పని చేస్తుంటే – ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేదు. అందువల్ల మీరు దానితో తొందరగా తృప్తి చెందుతారు. బికాన్ ద్వారా మీ సిబ్బందికి – ప్రోసెస్స్ సేఫ్టీ మేనెజ్‌మెంట్ సీస్టమ్ – అనుసరించకపోతే ఎదురైయ్యే ప్రమాదాల గురించి వివరించండి.
- ఫిబ్రవరి 2008 "బికాన్‌ను ఎలా వినియోగించుకోవాలి అనే సంచికను www.sache.org వెబ్‌సైట్ నందు చదవండి.

***ది బికాన్ – ప్రోసెస్ సేఫ్టీ పాఠాలను గత 15 సంవత్సరాలుగా మీకు అందిస్తోంది.***

©AIChE 2016. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

**The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Czech, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.**